RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక | ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 60 పేజీలు : 6 శుక్రవారం23 ఆగస్ట్ 2024 | Digital Edition

## కళ్యాణ లక్ష్మి పథకానికి నిధులు విడుదల



**మన సాక్షి గొంతుక డెస్క్**

బీసీ %ు% ఈబిసి కళ్యాణ లక్ష్మి పథకానికి తెలంగాణ ప్రభుత్వం తాజాగా రూ.1225.43 కోట్లు విడుదల చేసింది. ఈ సంవత్సరం 2024-25 బడ్జెట్ లో కళ్యాణ లక్ష్మి పథకానికి రూ.2175.00 కోట్లు కేటాయించింది. మొదటి దశలో రూ.1225.43 కోట్లు విడుదల చేసింది.పెండింగ్ దరఖాస్తులతో పాటు తాజాగా అప్లై చేసుకున్న వారికి కూడా నిధులు విడుదల చేసింది. కళ్యాణ లక్ష్మి కోసం మొత్తం 65,026 దరఖాస్తులు చేసుకోగా ఈ సంవత్సరం 2024-25 కి గాను ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 33,558 దరఖాస్తులు వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరం 31 మార్చ్ 2024 వరకు 31,468 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఎమ్మార్వో వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు 28,225 కాగా ,ఆర్డీవో వద్ద 12,555 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. 208 దరఖాస్తులు వివిధ కారణాలతో రిజెక్ట్ అయ్యాయి..

పెండింగ్ దరఖాస్తులు పోగా మిగిలిన 24,038 దరఖాస్తులకు నిధులు మంజూరు అయ్యాయి. మొదటి దశలో విడుదల అయిన 1225.43 కోట్లలో మొత్తం దరఖాస్తులు కోసం రూ .649 .86 కోట్లు డిమాండ్ ఉండగా సంక్షన్ అయిన దరఖాస్తుల కోసం రూ 240. 73 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా రూ 984.70 కోట్లు రిమైనింగ్ బడ్జెట్ ఉంది..

బడుగు బలహీన వర్గాలకు వారి ఆడ బిడ్డల పెళ్లిళ్ల సహాయం కోసం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 1,00,116 రూపాయలు సహాయం చేస్తుంది. ప్రభుత్వం ఇంత ఆర్థిక ఇబ్బందుల్లో కూడా 1225.43 కోట్లు మంజూరు చేయడం పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు.

## రుణమాఫీ చేసే వరకు
### పోరాటం కొనసాగిస్తాం



**మన సాక్షి గొంతుక డెస్క్**

రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకుంటే రుణమాఫీపై తమ ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.కోతలు లేకుండా రూ. 2 లక్షల వరకు సంపూర్ణ రుణమాఫీ చేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ గురువారం రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు.లఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రేవంత్ అనేక హామీలు ఇచ్చారని, ఒక్క సంతకంతో డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామన్నారని గుర్తు చేశారు. రుణమాఫీ చేస్తామని అనేక దేవుళ్లపై ఒట్లు పెట్టిన సీఎం రేవంత్.. రుణమాఫీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో అమలు చేయాలి

### ముఖ్యమంత్రిని కలిసినఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలోనేడు ఆయన సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మంద మాట్లాడుతూ, ఇప్పటికే వర్గీకరణ విషయంలో ఎంతో జాప్యం జరిగిందని, దీని వల్ల మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు.. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు తక్షణం అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రేవంత్ ను కోరారు.. సీఎంని కలిసిన వారిలో మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన
## స్టార్ హీరో విజయ్



**మన సాక్షి గొంతుక డెస్క్**

తమిళనాడుకు చెందిన స్టార్ హీరో విజయ్ తన పార్టీ తమిళగ వెట్రి కజగం(టీవీకే) జెండా, గుర్తును ఆవిష్కరించారు. ఆయన ఇటీవల టీవీకే పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో ఎరుపు, పసుపు రంగుల్లో మధ్యలో సూర్యకిరణాలు, దానికి ఇరువైపులా రెండు ఏనుగులతో ఉన్న పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు. దీంతోపాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా టీవీకే పార్టీ చీఫ్ విజయ్ మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తించుకుంటామన్నారు. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షను తొలగిస్తామని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ సమాన హక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులు, మద్దతుదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా విజయ్ అడుగులు వేస్తున్నట్లుగా చెప్పిన విజయ్ త్వరలో తిరుచ్చిలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

## చేసింది అప్పులు
## చెప్పేది గొప్పలు...

### ఈడీ కార్యాలయం వద్ద ధర్నా



**మన సాక్షి గొంతుక డెస్క్**




ఏ ప్రదాని చేయనన్ని అప్పులు చేసి దేశాన్ని దివాళ తీయించిన మోదీ గొప్పలు చెప్పుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యే నాటికి దేశం అప్పు రూ.55 లక్షల కోట్లని.. నేడు అదే అప్పును రూ.1.55 లక్షల కోట్లకు చేర్చి దేశాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. దేశాన్ని మోదీ, అమిత్, అదానీ, అంబానీ చెరబట్టారని మండి పడ్డారు. దేశ సంపద అంతా వారి గుప్పిట్లోచిక్కుకుపోయిందంటూ ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. దీనిలో భాగంగా హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రేవంత్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సంపదను కార్పొరేట్లు ఎలా దోచుకుంటున్నారో హిండెన్బర్గ్ సంస్థ సహసోపేతంగా బయట పెట్టిందని పేర్కొన్నారు. అదే అంశంపై ఇప్పటికే పార్లమెంట్లో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని గుర్తు చేశారు. అదానీ, అంబానీతో సహా మోడీ తన పరివారాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జేపీసీ వేయాలంటూ పార్లమెంట్లో డిమాండ్ చేస్తే మోడీ తప్పించుకు తిరిగారని.. ప్లాన్ ప్రకారం నాలుగు రోజులు ముందుగానే పార్లమెంట్ను వాయిదా వేశారని మండిపడ్డారు. దేశ సంపదను అప్పనంగా దోచుకున్న వారిని పక్కాగా జైలుకు పంపే వరకు పోరాడతమని అన్నారు.

## నాకు సెక్యూరిటీ అవసరం లేదు...



మన సాక్షి గొంతుక డెస్క్

ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన కోదండరామ్ తనకు కేటాయించిన సెక్యూరిటీని నిరాకరిచారు. తాను ప్రజల మనిషినని, వ్యక్తిగత భద్రతా సిబ్బంది అవసరం లేదని స్పష్టం చేశారు. సెక్యూరిటీ వల్ల ప్రజలతో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తనకు తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. భద్రతా సిబ్బంది ఉంటే ప్రజలు తన వద్దకు రాకుండా నిలువరించే ప్రమాదం లేకపోలేదన్నారు.

## మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి సాయం



**మన సాక్షి గొంతుక డెస్క్**

అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, గాయపడిన వారికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ఇక్కడ నిబంధనల మేరకు ఎస్వోపీ అనుసరించలేదని తెలుస్తోంది. పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపట్టాలి. రెడ్ కేటగిరిలోని పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్వోపీని పాటించాలి. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నాం. పరిశ్రమలో ఏం జరిగింది.. లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక వచ్చాక ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టం.. శిక్షిస్తాం. బాధిత కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తున్నాం. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం"అని చంద్రబాబు తెలిపారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి.

### కానిస్టేబుల్ మృతి తీరని లోటు:ఇన్స్పెక్టర్.

**మన సాక్షి గొంతుక /రంగారెడ్డి బ్యూరో**



(కడ్తాల్):విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్లో గురువారం చోటుచేసుకుంది.కడ్తాల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం,,పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కళ్యాణం మల్లయ్య(55),రాత్రి పూట సమయంలో విధులు నిర్వహిస్తూన్న క్రమంలో సుమారు ఒంటి గంట సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో స్థానిక ప్రయివేట్ అస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మల్లయ్య చనిపోయినట్టు డాక్టర్స్ నిర్ధారించారని ఇన్స్పెక్టర్ మీడియాకు తెలిపారు.కాగా మృతి చెందిన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు కూతుళు ,,ఒక కుమారుడు ఉన్నాడని తెలిపారు.

### కానిస్టేబుల్ మృతి తీరని లోటు:ఇన్స్పెక్టర్.

కాగా,విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ మల్లయ్య మృతి పట్ల ఇన్స్పెక్షన్ తీవ్రంగా దిగ్భ్రాంతికి లోనయ్యానని అన్నారు.కానిస్టేబుల్ గా అటు ప్రజలకు,ఇటు స్టేషన్లో చేసిన సేవలు మరువలేనివని అన్నారు.కానిస్టేబుల్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూన్నట్లు తెలిపారు...

# బి.సి యువజన సంఘం చెన్నూర్ మండల మరియు పట్టణ అధ్యక్షుల నియామకం

**-బి.సి యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జేక సంజీవ్**

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 22. (చెన్నూర్)**





బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కర్రె లచ్చయ్య గారు మరియు బీ.సీ యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి మచ్చ సాయికృష్ణ గారి ఆదేశానుసారం చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన నారిశెట్టి రాకేష్ ను బి.సి యువజన సంఘం చెన్నూర్ మండల అధ్యక్షునిగా మరియు చెన్నూర్ పట్టణానికి చెందిన పిట్టల రవీందర్ ను చెన్నూర్ పట్టణ అధ్యక్షులుగా నియమిస్తున్నట్టుగా బి.సి యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు న్యాయవాది జేక సంజీవ్ గారు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. దేశ జనాబాలో యాబై శాతానికి పైగా ఉన్న బిసిలు ఐక్యతగా ముందుకు సాగితే రాబోయే రోజులలో బిసిలే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని వారు తెలియజేశారు

# రేపటి నుంచి సిపిఎం నాయకత్వం వార్డులలో పర్యటన

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 22. (చెన్నూర్)**



చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులల్లోని ప్రజలేదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం కోసం ఆగస్టు 23 నుంచి సిపిఎం నాయకత్వం వార్డులలో పర్యటించడం జరుగుతుంది. ఇప్పటికే ప్రజలు విష జ్వరాలతోటి అల్లాడిపోతున్నారిని పట్టించుకునే నాదుడే కన్పించడం లేదు. వీటిని అరికట్టడం కోసం ప్రభుత్వం, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో, ప్రజలు పడుతున్న బాధలు ఏమిటో పరిశీలించడం, ప్రజలతో మాట్లాడడం కోసం సిపిఎం నాయకత్వం పర్యటించడం జరుగుతుంద. ప్రజలు సిపిఎం నాయకత్వం దృష్టికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలని సిపిఎం చెన్నూరి ఏరియా కమిటీ ప్రజలను కోరుతుంది. సమావేశంలో బోడంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మరియు నాయకులు సిడం సమ్మక, సామల ఉమారాణి, రాతిపెల్లి నగేష్,కుమ్మరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 22. (చెన్నూర్)**



చెన్నూరు మండలం మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిన్న జరిగిన విద్యాశాఖ కమిషనర్ ఆఫీస్ ధర్నాకు వెళ్లే మధ్యాహ్నం భోజనం కార్మికుల అక్రమ అరెస్టులు ఖండిస్తూ స్థానిక ఎంఈఓ ఆఫీస్ దగ్గరలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరూ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ ధర్నాకు వెళ్తుంటే పోలీసులు ముందస్తు వచ్చి కార్మికులందరినీ అరెస్టు చేసి తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మధ్యాహ్నం భోజనం పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడాన్ని మానుకోవాలని, కార్మికులు తమ సమస్యలు విద్యాశాఖ కమిషనర్ కు చెప్పు కోవడానికి వెళ్తే అరెస్టు చేయడం హేమమైన చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కరీమా, సమ్మక్క, బుధక్క, ఉమారాణి, దుర్గక్క, మధు నక్క, మధ్యాహ్నం భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలోవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున పోచమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్లు, శివశక్తుల నాట్యాలతో, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలను అందరినీ చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ సందర్భంగావిశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కోడూరి వెంకట చారి,విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, సిద్ధోజు నరసింహ చారి, మహంకాళి శ్రీను , కోడూరి బ్రహ్మచారి , కోడూరి చంద్రమౌళి, కోడూరి నరసింహ చారి, కోడూరి వెంకటేశ్వర్లు, మహంకాళి బ్రహ్మచారి, కోడూరి కార్తీక్, వేములవాడ బాలరాజు, మేడోజు అరుణ్ కుమార్, సిద్ధోజు సాయిరాం, వేములవాడ ప్రవీణ్, ఎర్రోజు కృష్ణమోహన్, కోడూరి కృష్ణ, మహంకాళి బాలచారి, మహిళలు కోడూరి మమత ,కోడూరి లావణ్య , కోడూరి రామలక్ష్మి, కోడూరి లావణ్య, మహంకాళి రేణుక, సిద్ధోజు నిర్మల, మహంకాళి అనిత, కోడూరి లక్ష్మి, కోడూరి మంజుల, మేడోజు పద్మ, మహంకాళి లక్ష్మి, కోడూరి రజిత, వేములవాడ తిరుమల, కోడూరి కాంచన, కోడూరి సోనీ తదితరులు పాల్గొన్నారు





# ఆర్థిక సహాయం అందించిన భవన నిర్మాణ కార్మిక సంఘం

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఎద్దుగూడెం లో భవన నిర్మాణ కార్మికుడు చెక్క సిద్ధిరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలకు భవన నిర్మాణ కార్మిక సంఘం తరపునఆర్థిక సాయం గా 12000 రూపాయలు అందించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెప్పాలా మధు , రాష్ట్ర మాజీ కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఎద్దు హరీష్ , ప్రభాకర్ ,కుకుడాల పుల్లయ్య, టౌన్ కోశాధికారి కుకుడాల పాండురంగం, మాజీ అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకుల నిరసన లు...

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. చౌరస్తా వద్ద ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫి చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సచివాలయం ఆవరణలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేసిన స్థలంలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఖండిస్తున్నామని



అన్నారు అదే స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో జరగబోతున్న ధర్నాకు పాల్గొనే ముందు బచ్చన్నపేట చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, బాల్ రెడ్డి, అజాం ,మధు ప్రసాద్, కొండి వెంకటరెడ్డి, శివకుమార్ గౌడ్, వేణు, గంధ మల్ల నరేందర్, బొమ్మెన ఆంజనేయులు, యాకం రెడ్డి, మహేందర్ రెడ్డి, కిష్టయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల వివాహాలకు కానుకలు అందించిన కోడూరి శివకుమార్ గౌడ్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**





జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో మల్గా ఐలమ్మ ఐలయ్య కూతురు భార్గవి మరియు ఇతికాల సత్తెమ్మ బాల మల్లయ్య కూతురు దివ్య వివాహాలకు హాజరై కోడూరు శివకుమార్ గౌడ్ వధూవరులను ఆశీర్వదించారు. ఇద్దరు ఆడబిడ్డ ల వివాహాలకు 5000ఐదు వేల రూపాయలు కానుకగా అందించారు . పేదింటి పెళ్లిళ్లకు పెద్దన్నలా ఆదుకుంటున్న శివకుమార్ గౌడ్ ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్గ సిద్ధిరాములు ,అంబాల క్రాంతికుమార్ ,మల్గ ఆశయ్య ,కర్రే చంద్రయ్య ,మల్గ కిష్టయ్య ,పట్నం రాజయ్య ,ముత్యాల బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ లో కొవ్వొత్తులతో నిరసన

**-మహిళలకిచ్చే గౌరవం ఇదేనా?**

**-భారత దేశంలో మహిళకు రక్షణ లేదా?**

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 22.**

**(చెన్నూర్)**



కలకత్తాలో ఇటీవల ట్రైనీ డాక్టర్ మౌమితా దేబ్‌నాథ్ ను అత్యాచారం చేసి క్రూరంగా హత్య చేసిన దుండగులను, దాని వెనుక ఉన్న దుర్మార్గులను అరెస్ట్ చేసి శిక్షించడం కేంద్ర ప్రభుత్వం,పచ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయి. జరిగిన ఘటనను ఖండిస్తూ సీపీఎం అధ్వర్యంలో చెన్నూర్ లో కొవ్వత్తులతో నిరసన తెలుపుతు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. రాజన్న కాలనీలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు మాట్లాడుతూ నేటికీ మహిళల మీద దాడులు, అత్యాచారాలు,హత్యలు పెరిగిపోతున్నాయని ప్రాణాలు కాపాడి డాక్టర్ పైనే అలా జరుగుతే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వాలు స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి , సమ్మక్క,నగేష్, రేణుక, యామిని, బుధక్క, వెంకట్ స్వామి, పోచం, తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళా రంగానికి జీవం పోయాలి

**- పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ చెగిచెర్ల కృష్ణారెడ్డి**

**మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ ఆగస్టు 22**





మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో .నంచర్ల గురుకులంలో ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం వివిధకళలను తనలో ఇముడ్చుకున్న పదమే జానపదం అని జానపద కళారంగానికి జీవం పోయాలని సాహిత్య విజ్ఞానం సమాజాన్ని తట్టి లేపుతాయని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ జానపదకళారత్న చిగిచెర్ల కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ జానపదదినోత్సవం సందర్భంగా గురువారం మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల సాంఘిక సంక్షేమ బాలికలగురుకుల పాఠశాలలో సంగీత ఉపాధ్యాయిని శ్యామల నేతృత్వంలో జానపదకళా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జానపదసాహిత్యం, జానపద విజ్ఞానం ఎల్లప్పుడు సమాజాన్ని తట్టిలేపుతాయని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపించి అంతరించి పోతున్న జానపద కళారంగానికిజీవం పోయాలని కోరారు. పాఠశాలస్థాయినుండి జానపద కళలపై ప్రతి విద్యార్థి ఇంట్రెస్ట్ చూపించాలని అలాగే విజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. స్టూడెంట్లు డప్పు, కోలాటం వివిధ జానపద పాటకళారూపాలతోచేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కవయిత్రి మాడ పుష్పలత, జననాట్యమండలి జిల్లా కార్యదర్శి సంతోష్ ప్రిన్సిపాల్ , సుజాత, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/వరంగల్:**




సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం చంటి ముదిరాజ్ ను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.గతంలో ఇదే సంస్థలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు పెడుతూ ప్రజలను, విద్యార్థులను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు.సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు.అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు.సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు.నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు.అక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు.కమిషన్ స్పందించి సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ,అధికారికి లేదన్నారు.సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,గుండెల రాయుడు,బోదాస్ జగన్,ఎం.డి మున్న,జి.భాను ప్రసాద్,వెంకటేష్ యాదవ్,నమిండ్ల హరీష్,పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత బలోపేతమే అంతిమ లక్ష్యం

**బిజెవైయం తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:**



బిజేపి పార్టీ సంస్థాగత బలోపేతమే అంతిమ లక్ష్యం అని బిజెవైయం తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ అన్నారు.గత 13 సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేస్తున్న దూసరి విజయ్ కుమార్ ని రాష్ట్ర పార్టీ గుర్తించి అంచలంచలుగా రాష్ట్ర ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ గా బాధ్యతను బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ప్రెస్ మీట్ లో ప్రకటించడం జరిగింది.మండలం లోని మాణిక్యపురం గ్రామానికి చెందిన దూసరి విజయ్ కుమార్ తన స్వగ్రామంలో ప్రాథమిక విద్య అనంతరం పై చదువుల కోసం హైదరాబాదులో అరోరా ఇన్స్టిట్యూషన్స్ లో ఎంబీఏ పూర్తి పూర్తి చేశాడు.కాలేజీ జీవితం నుండి ఏబీవీపీలో చురుకుగా పాల్గొని,2012 లో బీజేవైఎం మండల అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు.అనంతరం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గా,జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు.ఈ ప్రయాణంలో ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసుకుంటూ,ఎన్నో ఉద్యమాలు నిర్వహించుకుంటూ ముందుకెళ్లిన వ్యక్తి దూసరి విజయ్ కుమార్.పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరచుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు జయప్రదంగా చేసేవారు.ప్రజల సమస్య తెలుసుకుంటూ వారి యొక్క సమస్యలను పరిష్కరించే వరకు తన వంతు కృషి చేసేవాడు.ఏ సమస్యను తన ముందు పెట్టిన దాన్ని పరిష్కరించే వరకు నిద్రపోయే వ్యక్తి కాదు.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న యువమోర్చా కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక మామూలు కార్యకర్తనైన నన్ను పార్టీ గుర్తించి రాష్ట్రంలో యువమోర్చా ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ గా బాధ్యత ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పడం జరిగింది,దీనికి సహకరించిన జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి కి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ కి,డాక్టర్ గుండె విజయరామారావు,అంజి రెడ్డి,సోమిడి వెంకటరెడ్డి,మాజీ యువమోర్చా అధ్యక్షులు మహిపాల్,ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,మండల అధ్యక్షులు ప్రజ్ఞాపూర్ ఆంజనేయులు,యువమోర్చ నాయకులు నవీన్ రెడ్డి కి,ఉపేందర్,బండ ఆంజనేయులు,చౌదరి పెల్లి సతీష్,బాలరాజు,రాజేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి హనుమకొండ జిల్లా కార్యవర్గ సమావేశం,జిల్లా కమిటీ ఏర్పాటు

జిల్లా అధ్యక్షులుగా ఉచ్చత శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా బస్కే నాగరాజు నియామకం

ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:



జిల్లా కేంద్రంలోని నయింనగర్ మినీ సమావేశ మందిరంలో రాష్ట్ర కార్యదర్శి గూడూరు మాంచాలక్క అధ్యక్షతన జరిగిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,గౌరవ అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య,రాష్ట్ర ఈసీ సభ్యులు భేతు శ్రీనివాస్,పాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరై హనుమకొండ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు.జిల్లా అధ్యక్షులుగా–ఉచ్చత శ్రీకాంత్(హనుమకొండ),జిల్లా ప్రధాన కార్యదర్శిగా బస్కె నాగరాజు(ఖాజీపేట),జిల్లా ఉపాధ్యక్షులుగా పల్లెబోయిన మహేష్ (పరకాల),జిల్లా సంయుక్త కార్యదర్శిగా కోల మానస,అధికార ప్రతినిధిగా పోలెపాక రాజేంద్రప్రసాద్,హనుమకొండ మండల అధ్యక్షులుగా వంగాల రాజశేఖర్,ఖాజీపేట మండల అధ్యక్షులుగా పోలేపాక శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా రాజేందర్,పరకాల మండల అధ్యక్షులుగా రత్న ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా పల్లెబోయిన రాజు లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై ప్రజల్లో అవగాహన,చైతన్యం కల్పించడం మా సంస్థ ప్రధాన ఉద్దేశమని అన్నారు. మానవ సంబంధాలను మెరుగుపరచడం,మానవత్వం పంచడం,అవినీతి అక్రమాలపై లీగల్ గా పోరాడటం,అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడం వంటివి మా సంస్థ ద్వారా ప్రయత్నం చేస్తామని తేల్చి చెప్పారు.హనుమకొండ జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తి చేయాలని నూతనంగా ఎన్నికైన సభ్యులను ఆదేశించారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్,కోమల్ల శ్రీనివాస్,ఓదెల రవికుమార్,సంపత్,మహిళా నాయకురాలు కర్రె రమాదేవి,ఎండీ అన్వరి,గౌసియా సామాజిక ఉద్యమకారులు ఆర్టిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.నూతనంగా నియామకమైన జిల్లా కమిటీని పలువురు అభినందించారు.

# హన్మంతపూర్ పాఠశాలకు స్కూల్ బ్యాగులు,స్టేషనరీ వితరణ

**మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట/జనగామ(ఆగస్టు 22):**



జనగామ జిల్లా నర్మెట మండలం లోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల లో లయన్స్ క్లబ్ జనగామకు చెందిన జోన్ ఛైర్మన్ ఫజ్జూరి జయహరి సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు,నోట్ పుస్తకాలు,టై,బెల్ట్,ఐడి కార్డులు పెన్నులు,పెన్సిళ్లు,స్టేషనరీలను వితరణ జేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ జోన్ చైర్మన్ పజ్జూరి జయహరి తాను పుట్టిన గ్రామానికి ఎంతో కొంత సహకారం చేయాలని,తాము చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని,పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో వారి అవసరాలను తీర్చడానికి తోడ్పడితే వారు జీవితాంతం గుర్తు పెట్టుకోవడమే కాకుండా వారు ఉన్నత స్థానాలకు ఎదిగిన తర్వాత ఎంతోమంది పేదలను ఆదుకోవడానికి ముందుంటారని,ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అవసరాలను తీర్చడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు.దాత పజ్జూరి జయహరిని అభినందిస్తూ ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వి.ఆశలత,లయన్స్ క్లబ్ జనగామ ట్రెజరర్ కృష్ణ జీవన్ బజాజ్,మెంబర్ చిదురాల బాబు,మాజీ సర్పంచ్ పగడాల విజయ,గ్రామ పెద్దలు పగడాల నరసింహులు, ఉపాధ్యాయులు పి.విద్యావతి,పి.లలిత,పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:**

పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూ వరులను మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి ఆశీర్వదించారు.యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ నందు లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నేత దామెర నవీన్ సోదరుడు ఎల్లేష్- అనుష ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారు కేబిఆర్ ఫంక్షన్ హాల్ నందు కుందారం గ్రామానికి చెందిన బైరు యాకన్న మేనకోడలు దివ్య వివాహం ప్రశాంత్ తో జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు కొల్లూరి శివ కుమార్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్,సీనియర్ నాయకులు కొయ్యాడ రామలింగం,కొయ్యాడ చంద్రం,బుషిగంపల ఆంజనేయులు,గోపాలదాసు ఉపేందర్,యువజన నాయకులు దామెర ప్రభాకర్,గోరిగె రాజు,ఓరుగంటి రాజు,దామెర నాగరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.





ఆరె అయాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు ఆరె రవళి మహేష్ లు పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు 25 కేజీల బియ్యం,అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఘనంగా తమ కుమారుడి జన్మదిన వేడుకలు జరిపించారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



## కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీ రూ 2లక్షల రుణమాఫీ చేయాలని

డిమాండ్ చేస్తూ జనగామ చౌరస్తా లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనుఅమలు చేయకుండా మోసం చేస్తుందని,ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాకేష్ రెడ్డి,క్యామ మల్లేష్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

